
# సింగిల్‌పేజి కథలు

## ఆకలికి కులం లేదు



కాలుతున్న శవాలపై నుంచి నడచి వెళుతున్న సైనికుల్లా వాళ్ళు వెళ్ళిపోతున్నారు. ఆరిపోతున్న మంటల మధ్య నుంచి ఎగిరిపడుతున్న రవ్వల్లా రావులమ్మ ఎక్కిళ్ళు వినిపిస్తున్నాయి. దూరంగా కల్లు కాంపౌండ్ దగ్గర్నుంచి చలమయ్య బృందం అరుస్తున్నారు. దూరంగా క్రిందపడి చొట్టబడ్డ సత్తుబిందెని గోచీగాడు లాక్కొస్తున్నాడు. ఆ శబ్దంతో తలెత్తిన రావులమ్మకి గోచీగాడ్ని చూడగానే పొయ్యి రాజెయ్యలేదన్న సంగతి గుర్తొచ్చింది.

లేవాలని గుంజని పట్టుకుంది రావులమ్మ. భుజం కలుక్కుమంది. చలమయ్య తోసిన తోపునకు ముంగెటున్న గేటు కొట్టుకుంది. 'బిందె అందుకుందాం' అని మరో అడుగు ముందుకేసిందో లేదో ఆండాలు-చలమయ్య భార్య మోచేత్తో నెట్టింది. ఆ పట్టున ఓ ప్రక్కకి జారి పడింది మెట్లపై. దబాల్న పడడంతో మెట్టు అంచుకి భుజం కొట్టుకుంది. ఇంతకీ 'బిందె సొట్టబోయింది గానీ, రెండు చెంబుల నీళ్ళయినా వున్నాయో లేదో' అనుకుంటూ నీరసంగా కదిలి గోచీగాడి చేతిలోంచి బిందె తీసుకుంది. అంతే ఓ రెండు బిందెల నీళ్ళుంటాయేమో అందులో. అట్లాగే వెళ్ళి బియ్యం కడుక్కోకుండానే, బియ్యమా అని కావు బియ్యం యిస్తామంటూనే నూకల్లాటి వేస్తిను చలమయ్యోళ్ళు' అనుకుని గుడ్ల నీళ్ళు తిరుగుతూండగా ఆ నూకల్లో యిన్ని నీళ్ళు పోసి అత్తెసరుగా వండింది. అదే గోచీగాడికి పెట్టి తనూ తింది.

'చలమయ్య భూసామి. ఊర్లో వున్న పెద్దోళ్ళయిదారుగురు. అందరిలో చలమయ్యే బాగా పయిసున్నోడు. వాళ్ళ పొలాల్లో నాట్లు ఎయ్యాల. అళ్ళ గొడ్ల కాడ పనిచెయ్యాల. పిడకలు చెయ్యాల. ఇన్నీ జేసి ఆళ్ళిచ్చిన నూకలు తెచ్చుకుని వండుకోవాల. అప్పుడో-యిప్పుడో యిస్తరాకులు కుట్టిస్తేనో, ఆళ్ళింట్లో సంబరాలూ-పండగలూ జేసుకుంటే ఒళ్ళు పుండయినట్లు పనిజేస్తే పదో, పరకో యిస్తారు' నిట్టూర్చింది రావులమ్మ. ఇవన్నీ ఆమె మనసుని కష్టపెట్టడం లేదు. నీళ్ళు లేక జనం అల్లాడుతున్నారు. ఊళ్ళో వున్న ఒక్క బావి ఎండిపోయింది. చలమయ్య దొడ్లో బాగా లోతుగా బోరు వేశాడు గనుక నీళ్ళు వస్తున్నాయి. ఓ బిందె నీళ్ళు కావాలని వెళితే కులాలు అడ్డువచ్చాయి.

మనిషికి తిండి, నీళ్ళు కావాలి. ఎవరికయినా అవి కావాలి గదా! లేకపోతే ఎట్లా? తను ముట్టిన పైరుది ఏం కులం? మరి తనలాగా పంట కూడా అంటరానిది కాదా?

మర్నాడు పొద్దుటికల్లా ఒళ్ళెరుగని జ్వరం ముంచుకొచ్చింది రావులమ్మకి.

"ఏటీ యింకా లెగలేదా?" అంటూ ఎదురింటి గుడిసెలోంచి బతకమ్మ వచ్చింది. రావులమ్మ ఒళ్ళు పట్టుకుని చూసి, బలవంతంగా లేపి మొహం కడిగింది. చాయ్ డబ్బా దగ్గర్నుంచి చాయ్ తెచ్చి యిచ్చింది. గోచీగాడ్ని తనతో తీసుకెళ్ళి గంజినీళ్ళు పోసింది.

జ్వరం ఆత్మాభిమానం రెండూ కలిసి రావులమ్మని గుడిసె కదలనీయలేదు రెండ్రోజులు. మూడోరోజు పనిలోకి వెళ్లింది. ఇంతలో బతకమ్మ వచ్చి "బడికాడ పోరలకి పగటి పూట అన్నం బెడుతున్నారంట. గోచీగాడ్ని ఆడి కంపు" అని. "ఓ పూట ఆ పైనా యింత అన్నం తింటాడు" అనుకుని రావులమ్మ వాడిని తీసుకుని బడి దగ్గరికెళ్ళింది. బడి కెదురుగా చెట్టు కింద సీనయ్య బీడీ కాలుస్తున్నాడు. రావులమ్మని చూసి పిలిచాడు. సీనయ్య, రావులమ్మ బావ కొడుకు, "ఏటి? ఈడున్నావు?" అంది రావులమ్మ. "రేతిరి నాయన ఊర్నుంచి వచ్చిండు. సలమయ్య సంగతి దెల్సి మస్తు బాధపడిండు. చిన్నీ! మళ్ళీ ఆడకెందుకు? ఈ బడికాడ బువ్వపెడతన్నారు గదా! ఆళ్ళకి గిన్నెలు కడిగి యింత ముంగిట ఊడ్చి ఈడనే నువ్వూ యింత బువ్వదినరాదు!" అన్నాడు. రావులమ్మకి ఈ సలహా నచ్చింది.

రావులమ్మ బడిలో పెద్దసారు దగ్గరికి పోయింది. తనని పనిలో పెట్టుకోమని ప్రాధేయపడింది. "మధ్యాహ్నం ఒక్కపూట అన్నం పెట్టి రెండొందలిస్తాం. అట్లా యిష్టమైతే రా!" అన్నాడు సారు. అందుకు ఒప్పుకుని మరునటి రోజే పనిలో చేరింది రావులమ్మ! వర్షాకాలం పోయి చలికాలం మొదలైంది.

రెండు రోజులుగా తుంపర పడుతోంది. అలా తుంపరగా ఆరంభమైన వర్షం మధ్యాహ్నానికి కాస్త పెరిగింది. సాయంత్రానికి ఉరుములతో గూడి భారీ వర్షం పడింది. ఆ రాత్రి గుడిసె నిండా నీళ్ళు. కుక్కిమంచంపై గోచీగాడితో రాత్రంతా గడిపిన రావులమ్మ తెల్లవారాక తనకున్న రెండు ముతక చీరలూ ఓ సంచీలో కుక్కుకుని కొడుకుని తీసుకుని బడికి వెళ్ళింది. బడిగా బాగా ఎత్తయిన గుట్ట మీద వుంది. ఆ రాత్రి ఆ బడి మెట్లపై పడుకోవచ్చని ఆమె ఆశ. వర్షం యధాప్రకారంగా పగలు కాస్త తగ్గి సాయంత్రమయ్యేసరికి కుంభవృష్టిగా కురవడం మొదలుపెట్టింది. ఈ భీకర వర్షానికి తోడు దగ్గరున్న చెరువు కట్ట తెగింది. ఆ వరద ప్రవాహంలో గొడ్డూ గేదంతోపాటు గుడిసెలూ-పిల్లా మేకా గూడా కొట్టుకుపోవడం మొదలైంది. శవాలు తేలాలన్నా ఆ ప్రవాహం తగ్గాల్సిందే. మరునాడూ అంతే..ఈసారి సామాజిక న్యాయం కోరినట్టు ప్రవాహం-బెంగుళూరు పెంకులున్న మోతుబరీల యిళ్ళనూ కొట్టింది.

బడి ముందు వరండాలో రావులమ్మ మరో నాలుగు హరిజన కుటుంబాలూ మొదటిరోజున వచ్చాయి. ఇంటి కప్పులపైనా, చెట్ల కొమ్మలపైనా ప్రాణభీతితో పెనుగులాడుతున్నవారు తప్పితే వీలైనంత వరకూ ఊళ్ళో జనం బడి దగ్గరికి రావడం మొదలైంది. రెండో రోజు నుంచీ, పెద్ద పంతులు మొదటిరోజు పెళ్ళాన్నీ కొడుకునీ తీసుకుని బడిలోకి వచ్చి ఒక గదిలో తలదాచుకున్నాడు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షం వలన మధ్యాహ్న భోజనం కోసం పరుగెత్తుకొచ్చే పిల్లలందరూ రాలేకపోతున్నారు. ఈ రెండ్రోజులుగా పంతులుగారి భార్యకి జ్వరం. వంట చేయడానికి కుదుర్చుకున్న మనిషిది పొరుగూరు. వరద ముందు తగ్గేవరకూ ఆవిడరాదు. ప్రభుత్వం సహాయ కార్యక్రమాలు మొదలుపెట్టడానికి మరో రెండు రోజులు పట్టవచ్చు. జనం పంతులుగార్ని ప్రాధేయపడదామని బడివైపు కదులుతున్నారు.

ఒకరోజు కాస్తంత ఆత్మాభిమానం అడ్డుపడి రావుల

